ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శనివారం

నవంబర్ 2024 , పేజీలు 06

అంతర్ రాష్ట్ర చెక్ పోస్టు వద్ద

## భారీగా గంజాయి పట్టివేత




- 290 కేజీల గంజాయి స్వాధీనం
- పట్టుకున్న గంజాయి విలువ 72.5లక్షలు
- గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్






2 లో



ఇసుకాసురుల గుండెల్లో

## గుబులు పుట్టిస్తున్న ఇందన్ పల్లి ఎఫ్ఆర్ఓ




**జన్నారం, నవంబర్ 01, సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం అటవీ డివిజన్ ఇందన్ పల్లి రేంజ్ పరిధిలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా పై ఇందన్ పల్లి రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ తనదైన శైలిలో వ్యవహరిస్తూ ఇసుక వ్యాపారుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. గతంలో జన్నారం ఎఫ్ డీఓగా పని చేసిన సిరిపురం మాధవరావు ఉన్న సమయంలో వాగులు, వంకలు, గోదావరి నుంచి జరిగే ఇసుక రవాణాను పూర్తిగా బంద్ చేయించిన విషయం అందరికీ తెలిసిందే. అడపాదడపా ఇసుక రవాణా చేసేవారు గుట్టు చప్పుడు కాకుండా ఇసుకను రవాణా చేసినట్లయితే ఇన్ ఫార్మర్ల ద్వారా సమాచారాన్ని సేకరించి ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని నెలల తరబడి డివిజన్ కేంద్రంలో నుంచి వేలాది రూపాయల జరిమానా విధించిన విషయం సైతం విదితమే. ఆయన బదిలీ కావడంతో మూలన ఉన్న ట్రాక్టర్లన్నీ రోడ్డుపైకి వచ్చాయి. మిగితా..2లో

## సర్వే ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,01నవంబర్, సూర్య మేజర్ న్యూస్ :**
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రం, రాపల్లి గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ఇతర అన్ని అంశాలపై ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ల ప్రకారం నిర్ణీత నమూనాలో



కుటుంబాల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ప్రతి 10 ఎన్యుమరేషన్ బ్లాక్లకు డేటా సేకరణ పర్యవేక్షించేందుకు.. మిగితా..3లో

## రహదారులను అనుసంధానం చేయడంలో వంతెనలు ముఖ్యం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,01సూర్య మేజర్ న్యూస్:**
జిల్లా అభివృద్ధిలో భాగంగా రహదారులను అనుసంధానం చేయడంలో వంతెనల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో వంతెనల నిర్మాణానికి మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావుతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగంగా మారుమూల ప్రాంతాలను కలుపే రహదారులను అనుసంధానం చేయడంలో వంతెనల పాత్ర కీలకమైనదని,హాజీపూర్ మండలంలో ప్రజల సౌకర్యార్థం వంతెనల నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని ముల్కల్ల గ్రామంలో ఎన్.హెచ్.63 నుండి ర్యాలీ ప్రాజెక్టు వరకు వాగొడ్డుపల్లి మీదుగా 2



కోట్ల రూపాయలు సి.ఆర్.ఆర్.2024-25 నిధులతో లో-లెవల్ వంతెన నిర్మాణం, దొనబండ గ్రామంలో ఆర్&బి రోడ్ నుండి పెద్దంపేట రహదారిపై2.25 కిలోమీటర్ల వద్ద 1 కోటి 60 లక్షల రూపాయలు సి.ఆర్.ఆర్. నిధులతో హై-లెవల్ వంతెన నిర్మాణం, బుద్దిపెల్లి గ్రామంలో దొనబండ ఆర్&బి రోడ్ నుండి పెద్దంపేట రహదారిపై 4.70 కిలోమీటర్ల వద్ద 75 లక్షల రూపాయలు సి.ఆర్.ఆర్.నిధులతో హై-లెవల్ వంతెన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. రహదారులు, వంతెనల ద్వారా మారుమూల గ్రామాలను మండల, జిల్లా కేంద్రాలను కలుపుతూ వ్యవసాయ, వాణిజ్య, వ్యాపార, విద్య, వైద్య సేవలు మరింత వేగంగా అందుతాయని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కేంద్రానికి రహదారులను అనుసంధానం చేస్తూనిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అధికార యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర చెక్ పోస్టు వద్ద
# భారీగా గంజాయి పట్టివేత

**ఆదిలాబాదు బ్యూరో,నవంబర్01,సూర్య మేజర్ న్యూస్:**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద భారీగా గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు.విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజమండ్రి నుంచి మధ్యప్రదేశ్‌కు తరలిస్తున్న 290 కిలోల గంజాయిని గురువారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అంతరాష్ట్ర సరిహద్దు అయిన వాంకిడి వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ నందు వాంకిడి పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆసిఫాబాద్ వైపు నుండి మహారాష్ట్ర వైపుకు వెళ్ళుచున్న కంటైనర్ లారీ నెంబర్ ఎంపి06 హెచ్‌సి1339 వాహనం డ్రైవర్ అనుమానాస్పదంగా కన్పించడంతో అతన్ని విచారించి, లారీ కంటైనర్ తనిఖీ చేయగా భారీ మొత్తంలో గంజాయి లభ్యమైంది.లారీ కంటైనర్ డ్రైవర్ బల్వీర్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన అరబింద్ అనే వ్యక్తి తనను గంజాయి సరఫరా కోసం రాజమండ్రికి పంపాడని, గంజాయిని అక్కడ లోడ్ చేసుకుని తిరిగి వస్తున్న క్రమంలో వాంకిడిలో దొరికిపోయినట్లు తెలిపాడు.నిందితుడి నుండి 145 గంజాయి ప్యాకెట్స్, ఒక్కొక్కటి సుమారు రెండు కేజీల చొప్పున,మొత్తం 290 కిలోల బరువు, 72 లక్షల 50 వేల రూపాయల విలువ చేసే గంజాయి , ఒక లారీ కంటైనర్, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సరఫరా చేస్తున్న లారీ డ్రైవర్‌ను అరెస్టు చేశామని,ఈ గంజాయి సరఫరాలో ముఖ్య నిందితుడు అయిన అరబింద్‌ను పట్టుకోనుటకు ప్రత్యేక బృందంను మధ్యప్రదేశ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ డిఎస్పీ కరుణాకర్,వాంకిడి సిఐ సత్యనారాయణ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్,ఆసిఫాబాద్ సీఐ రవీందర్ , వాంకిడి ఎస్ఐ ప్రశాంత్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే
# పకడ్బందీగా నిర్వహించాలి
### - జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**కెరమెరి,01నవంబర్,సూర్య మేజర్ న్యూస్**
సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ఇతర అన్ని అంశాలపై ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్‌తివారి అన్నారు.శుక్రవారం జిల్లాలోని కెరమెరి మండల కేంద్రంలో జమున నగర్‌లోని కొనసాగుతున్న సర్వే ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను జిల్లాలో అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలనితెలిపారు.జిల్లాలోని గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీలలో సర్వే ప్రక్రియ కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లను నియమించడం జరిగిందని, ప్రతి ఎన్యుమరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు, కుటుంబ వివరాలు సేకరించాలని తెలిపారు. కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ క్రింద నిర్ణయించిన కుటుంబాల వివరాలు నమోదు చేయాలని,ఎన్యుమరేటర్ సేకరించిన వివరాలలో 10 శాతం రాండమ్ కుటుంబాలను ఎంపిక చేసుకొని ఆ ఇండ్లనుసూపర్వైజర్ సందర్శించి వివరాలను పున:పరిశీలించాలని తెలిపారు. వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని,కేటాయించిన బ్లాక్‌లో అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## జిరాక్స్ షాపును ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే

**ఇచ్చోడ నవంబర్ 01 సూర్య మేజర్ న్యూస్ :**
మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సాబీర్ అన్న కొడుకు నూతనంగా ఏర్పాటు చేసిన మైక్రో జిరాక్స్ సెంటర్ ప్రారంభోత్సవానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమాని ఎమ్మెల్యే కి శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆదివాసి దండారీలకు
## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం

**బెల్లంపల్లి, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివాసి దండారీలకు ప్రభుత్వం తరపున కోటి యాభై లక్షలు రూపాయలు ఆర్థిక సహాయం చేయడమైనది. ఇందులో భాగంగా బెల్లంపల్లి నియోజకవర్గంలో 17 దండారీలకు శుక్రవారం బెల్లంపల్లి క్యాంప్ కార్యాలయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేతుల మీదుగా



ఒక్కొక్క దండారికి 15000 రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటిడిఓ మడవి గంగారం, కాసిపేట్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, ఆదివాసి నాయకులు ఆడ జంగు సోయం,సూరు,ఆత్రం జంగు,గ్రామ దండరి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి
# కుటుంబ సర్వే పత్రాల పంపిణీ

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖానాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక, ఆర్థిక , విద్య, ఉపాధి, రాజకీయ , కుల సర్వే, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు సంబంధించిన మెటీరియల్ ను పంచాయతీ కార్యదర్శులకు, అంగన్వాడిలకు , తదితరులకు శుక్రవారం రోజున మండల అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ ప్రతి రోజు ఇంటింటి సర్వే నిర్వహించి, సర్వే నిర్వహించిన ఇంటికి ఒక స్టిక్కర్ అతికించవలేనని వారికి తెలిపారు. కుటుంబంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరి వివరాలను సేకరించాలని అన్నారు. ఇందులో ఎంపీడీవో సునీత, ఎంపిఓ రత్నాకర్, ఇన్చార్జి కార్యదర్శి, ఎమ్ఎస్ఓ సదాశివ్, ఎంపీడీవో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఇసుకాసురుల గుండెల్లో
# గుబులు పుట్టిస్తున్న
## ఇందన్ పల్లి ఎఫ్ఆర్ఓ

మొదటి పేజీ తరువాయి..



రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇసుకను నూతనంగా ఇండ్లు నిర్మించుకునే వారితో పాటు, గ్రామాల అభివృద్ధికి విచ్చలవిడిగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఇంటి నిర్మాణాలకు, సీసీ రోడ్ల పనులకు ఇసుకను సరఫరా చేస్తే పర్వాలేదు కానీ జన్నారం మండలంలో విచ్చలవిడిగా ఏర్పడిన సిమెంట్ బ్రిక్స్ కేంద్రాలకు తరలిస్తున్నారు. సిమెంటు బ్రిక్స్ కేంద్రాల్లో ఇసుక కుప్పలు తెప్పలుగా వెలిశాయి. సిమెంటు బ్రిక్స్ వ్యాపారులు ఆడిందే ఆట పాడిందే పాటగా కనిపిస్తుంది. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు గానీ, మైనింగ్ అధికారులు గానీ, పోలీసులు గాని పట్టించుకోవడంలేదని ఆరోపణలున్నాయి. అధికారులు ముందు నుంచి ఇసుక ట్రాక్టర్లు వెళ్లిన పట్టించుకోకపోవడం పట్ల పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఈనెల 14న ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన కారం శ్రీనివాస్ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఇప్పటికీ ఆరు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని రేంజ్ కు తరలించారు. వాగులు, వంకలు, గోదావరి ప్రాంతాల నుంచి ఇసుకను తీస్తే భూగర్భ జలాలు అంతరించిపోవడానికి అవకాశం ఉంటుందని, ప్రజల బాధలను అర్థం చేసుకోవాలనే ఆలోచనతోనే రేంజ్ ఆఫీసర్ ఇసుక అక్రమ రవాణాపై నడుం బిగించారు. ఇసుకను తరలించి సొమ్ము చేసుకునేవారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని నిర్ణయంతో ముందుకు సాగుతున్న అధికారి తీరుపై రేంజ్ పరిధిలో గల ప్రజలు అభినందిస్తున్నారు. ఒక్క ఇసుకనే కాదు, అడవిలో నుంచి ఒక కలప ముక్క సైతం బయటకు వెళ్లడానికి వీలులేదని ఆ దిశగా సైతం అధికారి అడుగులు వేస్తూ దూసుకెళ్తున్నారు.

### అక్రమ రవాణా చేస్తే చూస్తూ ఊరుకోం : ఎఫ్ఆర్ఓ

ఇంధన్ పల్లి రేంజ్ పరిధిలో నుంచి విలువైన కలపతో పాటు, ఇసుకను అక్రమ రవాణా చేస్తే చూస్తూ ఊరుకోమని ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్ తెలిపారు. ఇసుకతో పాటు కలపను దొంగచాటుగా అక్రమ రవాణా చేస్తే వారికి తమ సిబ్బంది ఎవరైనా సహకారం అందించిన, తగిన ఆధారాలు ఉంటే వారిని సైతం విచారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందులో ఎలాంటి అనుమానం లేదన్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా కలప స్మగ్లింగ్ చేస్తున్నట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా మాత్రం తాము చేయబోమని అన్నారు. రేంజ్ లో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఉన్నవారితో అటవీ సంపదను కాపాడడానికి శాయ శక్తుల పనిచేస్తామని, అనవసరంగా నీతి నిజాయితీతో పనిచేసే తమ సిబ్బందిపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

## ఉట్నూర్ మండల బీసీ జాగృత సేన అధ్యక్షుడిగా రవి



**ఉట్నూర్,01నవంబర్,సూర్య మేజర్ న్యూస్**
ఉట్నూర్ మండల బీసీ జాగృతి సేన అధ్యక్షుడుగా ఉట్నూర్ మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన కాల్వ రవి నియామకమయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణారావు ఉత్తరవులు జారి చేసారు. ఈసందర్భంగా పలువురు రవినీ ఘనంగా సన్మానించారు. అనంతరం రవి మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో బిసి కుల సంఘాల వారికి చైతన్యపరిచి వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

ఒక సూపర్వైజర్ను నియమించి ఎన్యుమరేటర్ సేకరించిన వివరాలలో 10 శాతం రాండమ్ కుటుంబాలను ఎంపిక చేసుకొని ఆ ఇండ్లను సందర్శించి వివరాలను పునః:పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని, కేటాయించిన బ్లాక్ లో అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ఇంటి నంబర్, ఇంటి యజమాని పేరు ఇతర వివరాలు సేకరించిన అనంతరం స్టిక్కర్ను అట్టి ఇంటి గోడపై అతికించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని, సర్వే ప్రక్రియ



వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ శ్రీనివాసరావు దేశ్పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, మండల పంచాయతీ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తిర్యాని మండలంలో ఘనంగా దీపావళి

### - శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో సహస్ర దీపర్చన కార్యక్రమం

**తిర్యాని నవంబర్ 1 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలంలో గురువారం దీపావళి పండుగను మండల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయాన్నే మండలంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, మండలంలో గల వ్యాపార సముదాయాలలో లక్ష్మీ పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద సహస్ర దీపార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



మండలంలోని మహిళా ఆడపడుచులు భక్తులు పాల్గొని దీపాలను వెలిగించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి మూలమఠం శివ ప్రసాద్ మాట్లాడుతూ దీపావళి పండుగ అంటే చీకటిపై, వెలుగు చెడుపై, మంచి విజయాలు సాధించిన రోజుగా దీపాలు ప్రతి ఇంటి గుమ్మం ముందు దీపాలు వెలిగించడం జరుగుతుందని అందులో భాగంగా ఆలయంలో సహస్ర దీపర్చన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మండలంలోని ప్రజలంతా సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసీల సంస్కృతి

## సంప్రదాయాలు గొప్పవి

### - ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు పటేల్ - 11 దండారి చెక్కులను పంపిణీ



**ఖానాపూర్ ,సూర్య మేజర్ న్యూస్ :**

ఆదివాసీల సంస్కృతి-సంప్రదాయాలు గొప్పవని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఖానాపూర్ మండలంలోని సింగపూర్ (గోండుగూడ)గ్రామంలో దండారి ఉత్సవాల్లో పాల్గొని సాంప్రదాయ వస్త్రధారణలో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా 11దండారి ఉత్సవాలకు సంబందించిన చెక్కులను ఎంఎల్ఏ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసులకు దీపావళి ముఖ్యమైన పండుగ అని అన్నారు. ప్రతి ఏడాది ఆకాడి నుండి మొదలుకొని దీపావళి వరకు దండారి ఉత్సవాలను నిర్వహించడం తరతరాలుగా వస్తున్నా ఆచారమని తెలిపారు. ప్రకృతితో మమేకమవుతూ ప్రకృతినే పూజిస్తూ ఆదివాసులు ఎంతో భక్తిశ్రద్ధలతో దండారి ఉత్సవాలను తాత ముత్తాతల నుండి ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారని అన్నారు. ఆదివాసులకు దండారి పండుగ అతిపెద్ద పండుగని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి గిరిజన సంక్షేమ కోసం కృషి చేస్తుందని అన్నారు. దండారి ఉత్సవ నిర్వహణకు ఒక్కొక్క దండారికి 15వేల రూపాయల చొప్పున అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజూర సత్యం , డిటిడబ్ల్యు అంబాజీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, జనరల్ సెక్రటరీ షబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షులు రమేష్,రాజూర మాజీ సర్పంచ్ చిన్నం రవి, మాధవ్,పటేల్ అర్జున్, పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్,నాయకులు లక్ష్మీ పతిగౌడ్, యూసఫ్ ఖాన్,శేషాద్రి, బి.రాజేందర్,షౌకత్ పాషా, కాజా, సోమి రెడ్డి నారాయణ రెడ్డి, బిక్కు సింగ్, రాజేందర్, సంజీవ్, బిల్ల రవి, అధికారులు ఎంపిఓ రత్నాకర్, సుపార్డెంట్ స్వామి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆదివాసి కుల పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



### జాన్సన్ నాయక్ నివాసంలో ఘనంగా వైభవ లక్ష్మీ పూజ

**ఖానాపూర్, సూర్య మేజర్ న్యూస్ :**



ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఖానాపూర్ లోని తన నివాసంలో వైభవంగా వైభవ లక్ష్మీ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పూజ అనంతరం ఒకరికొకరు దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ ఈ దీపావళి మన అందరి ఇంటా మరిన్ని వెలుగులు నింపాలని, నియోజకవర్గ ప్రజలందరికీ మరిన్ని విజయాలు చేకూర్చాలని మనస్పూర్తిగా కోరుకుంటూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దీపావళి సందర్భంగా సాయంత్రం ఖానాపూర్ పట్టణంలోని పలు వ్యాపార సముదాయల్లో లక్ష్మి పూజాలకు హాజరై వ్యాపారస్తులకు దీపావళీ శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారస్తుల జీవితాలలో ఈ దీపావళి వెలుగులు నింపాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నానని , లక్ష్మీదేవి అనుగ్రహంతో ప్రజలందరికీ సకల శుభాలను ప్రసాదించాలని జాన్సన్ నాయక్ కోరారు. ఇందులో జాన్సన్ తో పాటు, కల్వకుంట్ల నారాయణ, రాము నాయక్, గౌరికర్ రాజు, శ్రవణ్, తోట సుమిత్, కొక్కుల ప్రదీప్,రాజ గంగన్న,మహిపాల్, బిఆర్ఎస్ నాయకులు , యువకులు పాల్గొన్నారు.

### నిర్మల్‌లో బిసి జాగృతి కమిటి సమావేశం

**జన్నారం, నవంబర్ 01, సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్రంలోని ఉత్తర ప్రాంతం లోని అన్ని ఉమ్మడి జిల్లాల్లో బిసి జాగృతి సేన కమిటీలు పూర్తి అవుతున్న సందర్భంలో ఉత్తర తెలంగాణ జోన్ పరిధి ఉమ్మడి జిల్లాలు,ప్రస్తుత జిల్లాలు, మండలాల బీసీ జాగృతి సేన ప్రధాన నాయకత్వం అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శుల సమక్షంలో అతి త్వరలో నిర్మల్ పట్టణంలో బీసీ జాగృతి సేన సమావేశం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ జాగృతి సేన ఉత్తర తెలంగాణ జోన్ పరిధి ఇంచార్జ్ జంగం సంతోష్ మాట్లాడుతూ ఈడబ్ల్యుఎస్, 29 జీవో రద్దు,రాజకీయంగా బీసీలకు 50% రిజర్వేషన్, బీసీ కులాల ఓటర్ జాబితా గుర్తింపు, బీసీల అనేక హక్కుల గురించి పారిశ్రామికంగా బిసి కులస్తులు పొందినటువంటి బీసీ ఫెడరేషన్, బ్యాంకుల ద్వారా అందిన ఆర్థిక స్వలంబన నిధుల గురించి చర్చ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ప్రధాన ఆహ్వానితులుగా తెలంగాణ రాష్ట్ర బీసీ జాగృతి సేన ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల రమేష్ గౌడ్, బీసీ జాగృతి సేన తెలంగాణ రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుందన్నారు.



### వాలీబాల్ విజేతలకు బహుమతుల ప్రధానం



**పెంచికల్‌పేట ,01నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్ పేట మండలంలోని గుంట్లపెట్ గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ను శుక్రవారం ముగిసింది. విజేత ఎస్వవై రన్నర్ అఫ్ గుంట్ల పెట్ టీమ్లకు స్థానిక ఎస్సై కొమురయ్య, టీఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్ రెండు గురి శ్యామ్ రావు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి 20000 రెండవ బహుమతి 10000 అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బిట్టి శ్రీనివాస్, మోహిన్, నక్క మనోహర్, నరేందర్,మాజీ సర్పంచ్ దాసరి చంద్రమౌళి, స్థానిక నాయకులు బండి శేఖర్, ముత్తినేని తిరుపతి, దెబ్బటి మహేష్, బండి మహేష్, బండి ప్రభాకర్, చిలువేరు భాస్కర్, బండి భీమయ్య, గిరుగుల చిన్నయ్య, దేవాజీ, పొట్టే సత్యనారాయణ, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రారంభం అయిన


### సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే

**కాసిపేట, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎనమరేటర్లకు హౌస్ హోల్డ్ స్టిక్కర్స్ , హౌస్ లిస్టింగ్ షీట్ లు ఇచ్చారు. శుక్రవారం నుండే సర్వే ప్రారంభించాలని,సంబంధిత ప్రో ఫార్మాలో కుటుంబ వివరాలు నమోదు చేయాలని, అట్టి వివరాలను షెడ్యూల్ ప్రకారం ఆన్లైన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్, ఎంపీఓ సఫ్దర్ అలీ, కార్యాలయ సూపరింటెంట్ లక్ష్మయ్య, సీనియర్ సహాయకులు లక్ష్మీ నారాయణ,మండల ఉపాధి హామీ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది, ఐసిడీఎస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం సర్వే చేస్తున్న తీరును అధికారులు పరిశీలించారు.

## మార్గ మధ్యలో పాసోర్ట్ కోల్పోయిన మండల వాసి

**కడెం,నవంబర్ 01, సూర్య మేజర్ న్యూస్ :**



కడెం మండలంలోని సారంగాపూర్ గ్రామానికి చెందిన గడ్డం మహిపాల్ రెడ్డి బస్సులో ప్రయాణం చేస్తున్న సమయంలో పాస్పోర్ట్ ను కోల్పోవడం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గత నెల ఐదవ తారికు రోజున హైదారాబాద్ నుండి కడెం బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో మార్గ మధ్యలో జి8270827 నంబర్ గల పాస్పోర్ట్ కోల్పోవడం జరిగింది అని తెలిపాడు. ఆరోజు నుండి నేటి వరకు ఎంత వెతికినా పాస్పోర్ట్ దొరకలేదు అని తెలిపాడు. ఎవరికైనా మార్గ మధ్యలో కనపడిన, దొరికిన 9441711619 నంబర్ కి కాల్ చేసి తెలుపగలరు అని కోరాడు.

## బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి భారత భూషణ్**

**కెరమెరి,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి బాలికల ఆశ్రమ పాఠశాలలో భోజనం వికటించిన సంఘటనటనకు బాద్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి విద్యార్థి సంఘంతక్ష జిల్లా అధ్యక్షుడు మడవి భరత్ భూషణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన మాట్లాడారు. వాంకిడి బాలికల ఆశ్రమ పాఠశాలలో భోజనం వికరించి సుమారు 30 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిపాలయ్యారని తెలిపారు.వాంతులు, విరేచనాలతో విద్యార్థులు 2 రోజులుగా బాధపడుతున్నా వార్డెన్, ప్రధానో పాధ్యాయుడు పట్టించుకోలేదని ఆరోపించారు. సంఘటన జరిగిన వెంటనే స్పందించి ఉంటే విద్యార్థులు పండగ పూట ఆసుపత్రి పాలయ్యేవారు కాదన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించని కారణంగానే అస్వస్థతకు గురయ్యారని ఆరోపించారు.సంఘటకు కారకులైన వార్డెన్, హెచ్ ఎం పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అనారోగ్యానికి గురైన బాలికలకు నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు సె ద్మకి తుకారం తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దండారి సంబరాలు

**కెరమెరి, సూర్య: మేజర్ న్యూస్**

గత కొన్ని రోజులుగా మండలంలో దండారి ఉత్సవాలు కొనసాగుతున్నాయి.ఆదివాసీలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుపుకునే దండారి సంబరాలు మండలంలోని చిన్న సాకడ గ్రామంలో వైభవంగా జరుపుకుంటున్నారు. శుక్రవారం గ్రామంలోని దండారి బృందం ప్రతి ఇంటింటికి వెళ్లి హారతిలు సేకరించారు. గ్రామస్తుల సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏత్మసార్ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెందోర్ ఆనందరావు నివాసంలో దండారి బృందానికి అన్నదానం ఏర్పాటు చేశారు. తదనంతరం గుస్సాడీ, కోలాటం నృత్యాలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెందోర్ మోతిరాం, గ్రామ పటేల్ పెందోర్ దంభిరావు, మాజీ సర్పంచ్ జలపతిరావు, పెందోర్ శ్రీనివాస్, సేద్మకి తుకారాం, దండారి యజమాని ఇశ్రు, సోము తదితరులు ఉన్నారు.

## జిల్లా వాసికి సౌదీ అరేబియాలో అవార్డు

**నిర్మల్ నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణానికి చెందిన సయ్యద్ ముజాహిద్ అలీ శుక్రవారం సౌదీ అరేబియాలోని రియాద్లో షాహిన్ గ్రూప్ ఆఫ్ ఎక్సలెన్స్ తరుపున ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. గత 12 సంవత్సరాలుగా సౌదీ అరేబియాలోని ఇంటర్నేషనల్ స్కూల్లో హిందీ బోధిస్తున్నారు. ఉత్తమ బోధనకు గాను ఈ అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మినిస్ట్రీ అఫ్ ఇన్ఫార్మ్, డైరెక్టర్ ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.




## అకాల వర్షాల కారణంగా పంటనష్ట పోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాలి

**- కొండు బానేష్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం**

**బెల్లంపల్లి, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**




మంచిర్యాల జిల్లా నెన్నెల మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కొండు బానేష్ మాట్లాడుతు గత రెండు రోజులుగా కుండ పోతగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈదురు గాలుల వర్షం వలన పంట నేలమట్టం అయింది. రైతన్నలు తీవ్రంగా నష్టపోయారని, అప్పులు చేసి వేసిన పంట అర్ధాంతరంగా ప్రకృతి విలయానికి ఆవిరైపోతుంటే దిక్కు తోచని స్థితిలో గుండె పగిలేలా రోదిస్తున్న రైతు కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వము వెంటనే ఆదుకోవాలని పంటనష్టాన్ని వ్యవసాయ అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని,అదేవిధంగా పత్తికి ఎకరాకు 40వేలరూపాయలు, వరికి ఎకరకు 20వేల రూపాయలు, పెంపుడు జంతువులు మరణిస్తే ఒకదానికి 30వేల రూపాయలు, ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గంట అనిల్ కుమార్ నెన్నెల మండల రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి, దుర్గం మొండయ్య నెన్నెలగ్రామ రైతు సంఘం కార్యదర్శి,కొండు సాయి కుమార్, సునార్కర్ లింగయ్య, దుర్గం ఇస్తారి, మిరం పోశం, తాళ్ళ పెల్లి సాగర్, రాంటెంకి దేవయ్య, తాళ్లపల్లి లింగన్న, దుర్గం పోచమ్మ, తాళ్ళ పెల్లి మల్లేష్, దుర్గం రాజం, సునర్కర్ శంకర్, దుర్గం పోచమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి పండుగ

**గుడిహత్నూర్,నవంబర్01, మేజర్ సూర్య న్యూస్:**

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గురువారం దీపావళి పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేసి దీపాలు వెలిగించి ఇంట్లో లక్ష్మీ దేవికి పూజలు చేశారు వ్యాపారులు తమ దుకాణాలలో లక్ష్మీ పూజలు నిర్వహించి మిఠాయిలు పంచి పెట్టారు ప్రతి ఒక్కరూ టపాసులు పేల్చితూ సందడి చేశారు వానసంచర దుకాణాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వెళ్లారు అంతా కలిగి కావలసిన వాటిని కొనుగోలు చేశారు దీంతో దుకాణాల వద్ద వాతావరణ నెలకొంది గతంతో పోలిస్తే టపాసాల ధరలు ఎక్కువ ఉన్నాయని మధ్యతరగతి కుటుంబాలు వేడుకలను చేసుకుని పరిస్థితులు లేదని చెప్పారు గతంలో 5000 వేలు విచ్చించి కొనుగోలు చేస్తే చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ళు వరకు అందరికీ సరిపడేట టపాసులు వచ్చేవని వినియోగదారులు అంటున్నారు కానీ ఇప్పుడు 10,000 ఇచ్చించి కొనుగోలు చేసిన కనీస అరగంట కూడా పేల్చలేమని అనిపిస్తుందని అంటున్నారు సామాన్యులు టపాసులును కొనే స్థితి లేదు మేము ఏం చేయలేము ధరలు పెరిగి పోయాయని అమ్మకదారులు అంటున్నారని ప్రజలు తెలిపారుఆదివాసీ గూడల్లో గుస్సాడీ దండారి ఉత్సవాలు నిర్వహించారు.



బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

## ఇందిరాగాంధీ వర్ధంతి

**బెల్లంపల్లి, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ



ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూల వాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశం కోసం అనేక సంస్కరణలు తెచ్చి దేశానికి అనేక సేవలు చేసిన గొప్ప కుటుంబమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు చిలుముల శంకర్, తొంగల మల్లేష్ ,నాతరి స్వామి, మునిమంద రమేష్, దావ రమేష్, కంకటి శ్రీనివాస్ , కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌కు భూమి పూజ

**బెల్లంపల్లి, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మక చేపడుతున్న ఇందిరా మహిళ క్యాంటీన్ ను శుక్రవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఉన్నతంగా ఎదగడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా మహిళలు ఉన్నతంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ శ్వేతా శ్రీధర్, కమిషనర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు బండి ప్రభాకర్, గుజ్జ రవి, కొక్కెర చంద్రశేఖర్, మహిళా సంఘాల సభ్యులు, ఐకెపి అధికారులు దుర్గయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణంలో కులగణన కార్యక్రమం

**బెల్లంపల్లి, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని 2వార్డ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న కులగణన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరుగుతూ సర్వే కు సంబంధించిన విషయాలను ప్రజలకు తెలిపారు. రానున్న రోజుల్లో చేపట్టబోయే బీసీ కులగణన సర్వే కు ప్రతి ఒక్కరు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ అఫ్సర్ షేక్, సూపర్వైజర్లు, మరియు సర్వే సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య
శనివారం 02 నవంబర్ 2024

# సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**- గ్రామాలలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాలపై కుల సర్వే నిర్వహణ**

**నిర్మల్ ప్రతినిధి (సారంగాపూర్) నవంబర్ 1,సూర్య మేజర్ న్యూస్**

సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సారంగాపూర్ మండలంలోని చించోలి( బి) గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాలపై కుల సర్వే నిర్వహణకై అధికారులు చేస్తున్న సన్నద్ధత తీరును స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆమె పరిశీలించారు. గ్రామానికి సంబంధించిన వివరాలను, హౌస్ లిస్టింగ్ తీరుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర సర్వేలో ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. కుటుంబ సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య ,ఉద్యోగ, రాజకీయ అంశాలను సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కోసం ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు బ్లాక్ ల వారీగా ఇండ్ల వివరాలను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వెళ్లి నిర్ణీత ప్రొఫార్మాలో సర్వే వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే పూర్తయిన ఇంటికి స్టిక్కర్లను అతికించాలన్నారు. సర్వే నిర్వహణలో సమయపాలన, ఖచ్చితత్వం పాటించాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక అధికారి తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్ బీ బీ ఎస్ చదువుతున్న ఆదివాసీ బిడ్డను ఆదుకోవాలి

**- ఆదివాసి కోలవార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర పోచయ్య.**

**బెల్లంపల్లి, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**

ఎం.బీ.బీ.ఎస్.లో సీటు సాధించి మెడికల్ కళాశాలలో ఫీజులు చెల్లించలేని దీనస్థితిలో ఉన్న నిరుపేద ఆదివాసి గిరిజన విద్యార్థి మానెపల్లె శిరీష కు రాష్ట్ర ప్రభుత్వం తగు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఆదివాసి కోలవార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్రపోచయ్య కోరారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోచయ్య మాట్లాడుతూ భూపాలపల్లి మెడికల్ కళాశాలలో ఎం బీ బీ ఎస్ మొదటి సంవత్సరంలో చేరిన శిరీష వేలాది రూపాయలు ఉన్న ట్యూషన్, హాస్టల్ ఫీజులు చెల్లించే ఆర్థిక స్తోమత లేక ఎం బీ బీ ఎస్ చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఎమ్మెల్యే ఈ పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. బెల్లంపల్లి మండలంలోని తాళ్ళ గురిజాలలోని కోళ్ళఫాంలో కూలీ పని చేసుకొని జీవనం సాగిస్తున్న ఈ పేద కుటుంబం వారి కూతురుకు ఫీజులు కట్టే ఆర్థిక స్తోమత లేదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర గోపాల్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోగుల సంఘం మండల ఉపాధ్యక్షుడు చింతపురి భీమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపురి రఘు,నాయకులు,నాయిని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

ఎంబిబిఎస్ చదువుతున్న గిరిజన విద్యార్థిని మానేపల్లి శిరీషను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ శుక్రవారం అభినందించారు. ఏమేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన ఆ విద్యార్థిని ఎమ్మెల్యే శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ కన్నెపల్లి మండలం తాళ్ళరెబ్బెన గ్రామానికి చెందిన ఆదివాసి కొలవార్ గిరిజనుడైన మానెపల్లి పెంటయ్య - లక్ష్మి ల కూతురు మనెపల్లి శిరీష కష్టపడి పట్టుదలతో చదివి ఎం బీ బీ ఎస్ లో సీటు సాధించడం గొప్ప విషయమన్నారు.ఆ విద్యార్థిని ప్రభుత్వ పరంగా సాహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీఓ పి.హరికృష్ణ, ఆదివాసి కోలవార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర పోచయ్య, జిల్లా అధ్యక్షుడు కమ్మరి భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్న చిన్ననాటి స్నేహితులు

**రామకృష్ణాపూర్, నవంబర్ 01, సూర్య మేజర్ న్యూస్.**

తమ కళ్ళముందే ఓ ప్రమాదం జరిగి ఒక మనిషి చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంటే చూసి చూడనట్టు వెళుతున్న ఈరోజుల్లో 32 సంవత్సరాల క్రితం రామకృష్ణాపూర్ సింగరేణి హై స్కూల్




ఇంగ్లీష్ మీడియం 1991-92 బ్యాచ్‌లో తమతో పాటు చదువుకున్న తమ స్నేహితుడైన పబ్లిక్ టీవీ సీనియర్ రిపోర్టర్ పూర్ణానంద కుమార్ సింగ్ గత రెండు నెలల క్రితం అనారోగ్యం కారణంగా మృతి చెందడం జరిగింది, అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు, కుటుంబ యజమానిని కోల్పోయిన వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు అందరు కలిసి 1,40,000/- (ఒక లక్ష నలభై వేల రూపాయలు) ఆర్థిక సహాయం తమ స్నేహితుని కుటుంబానికి అందజేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు.

## ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే

**రామకృష్ణాపూర్, నవంబర్ 01, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమం స్థానిక వార్డు కౌన్సిలర్ రామిడి ఉమాదేవి - కుమార్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రామిడి లక్ష్మి కాంత్,వార్డ్ ఆఫీసర్ దమ్మ రమేష్, సినియర్ అకౌంటెంట్ వీరన్న, టీ పి ఓ చైన్ మెన్ అఖిల్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో “జాతీయ ఐక్యత దినోత్సవం”

**- సర్దార్ వల్లభాయి పటేల్‌కు ఘన నివాళి**

**నిర్మల్ అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్**

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల జిల్లా పోలీసు కార్యాలయంలో “జాతీయ ఐక్యత దినోత్సవం” కార్యక్రమాన్ని ఏక్తా దివస్ ప్రతిజ్ఞ నిర్వహించి, మానవీయమూర్తి సర్దార్ వల్లభాయి పటేల్‌కి ఘన నివాళి అర్పించి పోలీసు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించినారు. అనంతరం సిబ్బంది ఐక్యత ర్యాలీని ప్రారంభించి , ర్యాలీలో ఎస్పి స్వయంగా సిబ్బందితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ పోరాటమే ఊపిరిగా సాగిన ప్రస్థానం దేశ సమగ్రత కోసం శ్రమించిన ధీరత్వం, అప్పుడే స్వతంత్రం వచ్చిన పసిగుడ్డు లాంటి దేశాన్ని ఒంటిచేత్తో ఏకం చేసిన, దేశ విభజనతో జాతి గుండెకు గాయమైన వందలాది సంస్థలను ఒక్కటి చేసిన మహనీయుడికి ఘననివాళి, యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబంలో జీవిస్తూ జాతి సమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర సమరయోధులకు నిజమైన నివాళి అవుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్పి తో పాటు డిఎస్పీ గంగా రెడ్డి, ఏఓ యూనిస్ అలి, సి.ఐలు నవీన్ కుమార్, ప్రవీణ్ కుమార్, ప్రేమ్ కుమార్, రామ కృష్ణ, రమణ రావు, రవీందర్, ఆర్ ఐ లు శేఖర్, రమేష్, రామ కృష్ణ, ఎస్ఐలు, లింబద్రి, సందీప్ కె, రాజేశ్వర్ గౌడ్, హనుమండ్లు, గోపి, శ్రీకాంత్, సందీప్, సుమలత, జ్యోతి మని,సుమంజలి, సాగర్, ఆర్.ఎస్సైలు, దేవేందర్,రవి కుమార్, రాజా శేఖర్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు..డి.ఎమ్. ప్రతిమా రెడ్డి

**నిర్మల్ నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్**



కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని నిర్మల్ డిపో నుండి ప్రముఖ పుణ్యక్షేత్రాలయినా కాళేశ్వరం,వేములవాడ,ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ శైలం, తమిళనాడులోని అరుణాచలంకు ప్రత్యేక సూపర్ లగ్జరి బస్సులు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ ప్రతిమా రెడ్డి తెలిపారు. శివ భక్తుల కోరిక మేరకు బస్సులు నడుపుతున్నట్లు తను తెలిపారు. 30 మంది ప్రయాణికులు ఉంటే మీ కాలనీకి మీ గ్రామానికి బస్సు పంపుతామని తెలియచేసారు. శైవ క్షేత్రాలకు వెళ్ళవలసిన వారు 9959226003, 9492767879, 7382842582 లను సంప్రదించాలని అతి తక్కువ ధరలకే పుణ్య క్షేత్రాలకు బస్సులు నడుపుతున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని డిపోమేనేజర్ తెలిపారు.

# సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలి

## - సిఐటియు నాయకులు

**రామకృష్ణాపూర్ నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్‌లోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు సాంబార్ వెంకటస్వామి,కార్యదర్శి అల్లి రాజేందర్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు,ఆసుపత్రిలో నెలకొన్న





సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడాతూ ఆసుపత్రిలో పర్మనెంట్ పిల్లల డాక్టర్, ఇతర స్పెషలిస్ట్ వైద్యులను, గర్భిణీ మహిళల స్కానింగ్ కొరకు స్కానింగ్ మిషన్, టెక్నీషియన్, రక్త పరీక్షల నిర్ధారణ రిపోర్టులు త్వరగా ఇచ్చేందుకు ల్యాబ్ టెక్నీషియన్లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఏరియా ఆసుపత్రి,డిస్పెనరీలలో పనిచేస్తున్న వార్డ్ బాయ్‌లకు ఇప్పటివరకు యూనిఫామ్ క్లాత్ ఇవ్వలేదని వెంటనే వారికి యూనిఫామ్ క్లాత్ ఇవ్వాలని,ఆసుపత్రుల్లో పర్మనెంట్ ఫార్మసిస్టును నియమించాలని,కేకే1 డిస్పెనరీలో సరిపడా డాక్టర్లను,సిబ్బందిని నియమించాలని కోరారు. గత కొన్ని నెలలుగా డిస్పెన్సరిలో వాటర్ రిఫ్రిజిరేటర్ పనిచేయడం లేదని వెంటనే మరమ్మత్తులు నిర్వహించి అందుబాటులోకి తీసుకు రావాలని, క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏరియాలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం స్ట్రక్చరల్ సమావేశంలో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటింటా సర్వేలో జిల్లా బీసీలు పెద్ద ఎత్తున్న పాల్గొని పూర్తివివరాలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి

**నిర్మల్ నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

సమగ్ర కులగణనతో 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెరుగుదలతో బీసీ కుటుంబాలు సామాజిక,రాజకీయ విద్య,ఉద్యోగ,ఆర్థిక రంగాల్లో ముందుకు సాగే అవకాశం ఉంటుందని జిల్లా బీసీ ప్రజలకు పిలుపునిచ్చిన బీసీ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు డా. ఉప్పు. కృష్ణంరాజు, ఎంబడి. చంద్రశేఖర్. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సమగ్ర కులగణన ఇంటింటా సర్వేలో జిల్లా బీసీ ప్రజలు పెద్దఎతున్న పాల్గొని పూర్తి వివరాలు అందించాలని జిల్లా



బీసీ ప్రజలకు బీసీ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు డా. ఉప్పు. కృష్ణంరాజు ఎంబడి. చంద్రశేఖర్ లు పిలుపునిచ్చారు శుక్రవారం వారు ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ సమగ్ర కులగణన ద్వారా బీసీ ప్రజలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెరిగితే బీసీ కుటుంబాల ప్రజలకు సామాజిక,రాజకీయ, విద్య. ఉద్యోగ. ఆర్థిక రంగాల్లో ముందుకు సాగే అవకాశం ఉంటుంది అని బీసీ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

# ఈ నెల 6వ తారీకు నుండి సమగ్ర సర్వే

### - సర్వే వివరాలతోనే ప్రభుత్వ పథకాలు
### - ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించండి
### - మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

**మందమర్రి టౌన్, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్.**

ఈ నెల 6వ తారీకు నుండి చేపట్టబోయే సమగ్ర సర్వేలో బలహీనవర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులాల వంటి పూర్తి వివరాలను సేకరించేందుకు వచ్చిన వారికి పూర్తి నిజ వివరాలు వెల్లడించి సమగ్ర సర్వేకు పట్టణ ప్రజలంతా సహకరించాలని మందమర్రి పురపాలక సంఘం కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్వేను



ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాబోయే కాలంలో అన్ని రకాల పథకాలను నిజమైన లబ్ధిదారులకు పథకాలను అందించేందుకు చేపడుతున్న కార్యక్రమమని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది ఇంటికి వచ్చిన క్రమంలో వారికి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు తెలపాలని పట్టణ ప్రజలకు సూచించారు. కులం, మతం జనాభా ప్రకారం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం చేస్తున్న ఈ సర్వేకు ప్రతి ఒక్కరు భాగస్వాములై సహకరించాలని కోరారు. ఇంటింటి నుంచి సమగ్ర సమాచారం సేకరించి అట్టి డేటాను అంతర్జాలంలో పొందుపరచడంతో పాటు, నవంబర్ 30 లోపు ఈ సమాచార సేకరణ పూర్తి చేయాలనే ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు పూర్తిస్థాయిలో వారికి సహకరించాలని అన్ని వివరాలు తెలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పి లు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కడెం,నవంబర్ 01, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలం లోని చిట్యాల్, లక్ష్మి సాగర్, ధర్మాజీపేట్ బెల్లాల్ ,నర్సింగాపూర్ గ్రామలలో ఎంఎల్ఏ వెద్మ బొజ్జు పటేల్ ఆదేశానుసారం పీఏసీఎస్ చైర్మన్ రామడుగు శైలజ రమేష్ రావు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిర్వాహకులు రైతులకి ఇబ్బంది



కాకుండా చూడాలని ఏదైనా సమస్య వస్తే వెంటనే సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి , మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్, డైరెక్టర్ లు మల్లేష్ , రాజేశ్వర్ రెడ్డి , భూమరాజన్న , భూషణం, వెంకంటేశం , రాజం, కాంగ్రెస్ నాయకులు ముడికే మల్లేష్ యాదవ్, బొడ్డు గంగన్న , సౌదాని రాజన్న , చెన్ను మల్లేష్, యాదగిరి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట పొలాల పరిశీలన

**కాసిపేట, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలో ఇటీవల కురిసిన అధిక వర్షం వలన మల్కేపల్లి,దేవాపూర్,పెద్దనపల్లి గ్రామాలలో దెబ్బతిన్న వరి పంట పొలాలను మండల వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించారు. అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం వరి గింజ పాలు పోసుకునే దశ నుండి గింజ గట్టి పడే దశలో ఉందని, వర్షం వలన వరి పంట నేలకొరడం జరిగిందని ఇట్టి నేలకొరిగిన వరి పంట దుబ్బులను నిలబెట్టి కుచ్చులుగా కట్టుకోవాలని, కుచ్చులుగా కట్టినట్లయితే నష్ట శాతాన్ని తగ్గించవచ్చని రైతులకి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ప్రభాకర్, ఏఈవోలు దీప్తి, రమ్య పాల్గొన్నారు.





# అభివృద్ధిలో రాజీ పడేదిలేదు

### - ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాన్ని బిసి వసతి గృహానికి కేటాయియిస్తాం- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు
### - కలెక్టర్ తో కలిసి పలు అభివృద్ధి పనులు పరిశీలన



**లక్షెట్టిపేట,01నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

నియోజకవర్గం అభివృద్ధికి రాజీ పడే ప్రసక్తే లేదని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ప్రభుత్వ ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను పనులను పరిశీలించారు. అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి సౌకర్యలతో ముప్పై పడకలు ఏర్పాటు చేస్తూ పూర్తి స్థాయి సిబ్బందిని నియమించి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను బీసీ వసతి గృహానికి కేటాయిస్తున్నామని, ఇందులో నూట ఎనభై మంది విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో వసతి ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 20 నుండి హాస్టల్ పనులు ప్రారంభమౌతాయన్నారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీపడభోమని ఆయన స్పష్టం చేశారు. మండలంలో ఫైర్ స్టేషన్ లేనందున త్వరలోనే మున్సిపాలిటీలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్జీఫీఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణచేందర్ రావు, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, వార్డ్ కౌన్సిలర్ లు, మాజీ ఎంపీటీసీలు సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

